ఆదిలాబాద్-మంచిర్యాల

తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


మంగళవారం 05 నవంబర్ 2024 , పేజీలు 08











- ❖ ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామసభలు
- ❖ తీరనున్న పేదవారి సొంత ఇంటి కల
- ❖ ఏజెన్సీ ప్రాంతాలలో ఊసేలేని డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణాలు
- ❖ 10 సంవత్సరాల పాటు పేదవాళ్ల నిరీక్షణ
- ❖ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనతో పేదవారి జీవితాల్లో చిగురిస్తున్న ఆశలు

వివరాలు 3 లో

అర్జీలను తక్షణమే

## పరిష్కరించాలి

..జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,04నవంబర్,సూర్య మేజర్ న్యూస్ :** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 84 అర్జీలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.పంచాయితి, వ్యవసాయం, రెవిన్యూ, మహిళా శిశుసంక్షేమశాఖ, విద్యా, వైద్య , పెన్షన్, తదితర శాఖల కు సంబందించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డిఓ. వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.



ప్రజల ప్రాణాలను కాపాడే

## వైద్య వృత్తి ఎంతో విలువైనది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,04నవంబర్,సూర్య మేజర్ న్యూస్

ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తి ఎంతో విలువైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని



ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎండి. దావూద్ సులేమాన్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తి ఎంతో విలువైనదని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో 3వ బ్యాచ్ కొనసాగుతుందని, వైద్య విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల విద్య పూర్తి చేసుకున్న తరువాత మెడికల్ సైన్స్ కౌన్సిల్లో వివరాలు నమోదు చేసుకొని వైద్యులుగా బయటకు వెళతారని, ప్రాక్టీస్ చేసి ప్రజల వైద్య సేవలు అందించి జీవితాలను కాపాడుతారని, ప్రజలకు సేవ చేయడంలో మంచి అవకాశమని అన్నారు. మిగితా...2లో

ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



2 లో

ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



2 లో

ప్రజా సమస్యల పరిష్కారానికి

## సత్వర చర్యలు చేపట్టాలి

- ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



2 లో

సూర్య

మంగళవారం 05 నవంబర్ 2024

### ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు చేపట్టాలి

**- ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని, శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, పరిష్కారానికి సంబంధించిన వివరాలను సంబంధిత దరఖాస్తుదారుడికి అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్ప లీన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్టలను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 6న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


### ప్రజల ప్రాణాలను కాపాడే

## వైద్య వృత్తి ఎంతో విలువైనది

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరవాయి...

ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని సౌకర్యాలతో తరగతులు నిర్వహించి, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, అన్ని రకాల పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. వైద్య రంగంలో వైద్యులు విలువలు పాటించాలని, సమాజంలో గౌరవం పొందుతారని, ప్రొఫెసర్లు వైద్య విలువలు విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. వైద్య విద్యలో విద్యార్థులకు ఒత్తిడి కొంచెం అధికంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి పిల్లలతో స్నేహ పూర్వకంగా మెదలాలని తెలిపారు. చదువుతో పాటు కళాశాల కార్యక్రమాలు, స్పోర్ట్స్ పాల్గొనాలని, ఒత్తిడిని తగ్గించుకొని చదువుపై ఏకాగ్రత పెంపొందించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, అధికారులు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తారని, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్య విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో నందిన దరఖాస్తులను త్రుతగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన



సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన మాత్రం ధర్మాబాయి తన భర్త పేరిట ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్- టి మండలం చిలపెల్లి గ్రామానికి చెందిన యాదగిరి గోపాల్ తనకు దివ్యంగా పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన లక్ష్మి తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన ఇప్ప వెంకటమ్మ తన భర్త పేరుట పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం కిషన్ నాయక్ తండాకు చెందిన పవర్ వసంత్ రావు తనకు రైతు రుణమాఫీ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రిబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డోంగ్రి శివరాం తనపై బైండోవర్ చేసిన కేసు నుండి తన పేరు తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం ఉల్లి పెట్ట డోర్లీ గ్రామానికి చెందిన బొర్కుటి అనుష్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి తన టి. సి., మెమో ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు మరమ్మత్తులు

## చేపించిన మండల అధ్యక్షుడు

**కాసిపేట, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని సోమగూడెం నుండి కాసిపేట వచ్చే బ్రిడ్జి వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తన స్వంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపించినట్లు తెలిపారు. రోడ్డు చెడిపోవడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, మండల ప్రజలు, సింగరేణి కార్మికులు, ఒరియంట్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపించినట్లు తెలిపారు.



### ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, 04నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం



జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దొమ్మటి సత్తమ్మ తన భర్త పేరిట బెల్లంపల్లి మండలం పెర్కపల్లి శివారులో గల భూమిని తన ఇద్దరు కుమారుల పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎల్.ఐ.సి. కాలనీవాసులు తమ కాలనీ పరిధిలోని 15 ఫీట్ల రోడ్డు సందులో పండ్లు, కొబ్బరి బొండాల వ్యాపారులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం సాగించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయంపై పరిశీలించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని ఫ్లలనీకి చెందిన గరిగె మధునమ్మ తాను రెండు గదుల ఇల్లు నిర్మించుకున్నానని, ఇంటి నెంబర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన గుండబోయిన కొమురయ్య, మల్లేష్, కొమురక్కలు తమకు కొండాపూర్ శివారులో గల భూమిని వేరొక వ్యక్తి అక్రమంగా తన పేరిట పట్టా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం అక్కపల్లిగూడ గ్రామానికి చెందిన ఏరుకొండ వనిత తన భర్త చనిపోయిన తర్వాత ఇద్దరు కుమారులు తన పోషణ చూసుకోవడం లేదని, పింఛన్ రావడం లేదని, తనను ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన పంచెర్పుల రాజయ్య తనకు అందుగులపేట మోరు శివారులో భూమి ఉందని, నూతన పట్టా పాస్పుస్తకంలో ఇట్టి భూమి నమోదు కానందున, సవరించి పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ సముదాయానికి కామ్రేడ్ గుండా మల్లేష్ నామకరణం చేయాలని కోరారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్లు తమ దరఖాస్తులో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన తోట శ్రీలత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన గుమ్ముల రాజవ్వ తాను పొందుతున్న దివ్యాంగుల పెన్షన్ను వితంతు పెన్షన్ మార్చి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామస్తులు తమ గ్రామంలోని కొందరు క్రైస్తవ మతాన్ని స్వీకరించి అక్రమంగా షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ సర్టిఫికెట్ పొందారని, ఈ విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల " ఆశలన్ని ఇందిరమ్మ ఇండ్లపైననే "

**ఆసిఫాబాదు బ్యూరో/తిర్యాణి నవంబర్4సూర్య మేజర్ న్యూస్**

పేదవాళ్లందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ముఖ్య ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2004లో ఇందిరమ్మ ఇండ్లు అనే పథకంతో పేదలందరికీ గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రాగా. ఈ పథకం 2013 వరకు కొనసాగింది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం 2014 అప్పటి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ ఇండ్ల సముదాయం పేదలకు సరిపోవడం లేదని, డబుల్ బెడ్ రూమ్ నిర్మించి తామే అందజేస్తామని గత ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని నగరాలలో నిర్మించిన ఆ ఇండ్లు మాత్రం కొంతమందికే చేరాయి. ఇక ఏజెన్సీ విషయానికొస్తే అసలు డబుల్ బెడ్ రూమ్ ఊసే లేకుండా పోయింది. డబుల్ బెడ్ రూమ్ కు కేటాయించిన నిధులతో ఇల్లు నిర్మాణం పూర్తి కాకపోవడం,ఏజెన్సీ ఏరియాలో గుత్తి దారులు ముందుకు రాకపోవడంతో పేదవారి సొంత ఇంటి కల కలగానే ఉండిపోయింది. సుమారు 10 సంవత్సరాల పాటు పేదవాళ్ల నిరీక్షణకు ఈ సంవత్సరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని చెప్పడంతో, పేదవారిలో మళ్లీ ఆశలు చిగురించాయి. దానికి అనుగుణంగానే ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలను కేటాయించి వీటిని నాలుగు దశలలో లబ్ధిదారులకు అందించనున్నారు. అందులో భాగంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించబోతుంది 15 రోజులు వరకు కసరత్తు నిర్వహించి తుది జాబితాను ప్రకటించనున్నారు. దీంతో 10 సంవత్సరాలుగా ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న, సొంతింటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నెరవేరబోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



**సొంత ఇల్లు నిర్మాణం కోసం ఎదురుచూపు...**

నా పేరు జాగిరి జ్యోతి మాది తిర్యాని మండల్ గడలపల్లి గ్రామం నాకు వివాహం అయిన తర్వాత అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు అందించింది. ఆ తర్వాత 2013లో తిర్యాని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన రచ్చబండలో అప్పటి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చేతులలో మీదుగా ఇల్లు మంజూరైనట్టుగా పత్రాన్ని అందించారు ప్రభుత్వాలు మారడంతో డబుల్ బెడ్ రూమ్ రాక ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం ప్రస్తుతం మా అత్తవారింట్లో ఉన్న నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమ సొంత ఇంటి కల నెరవేరుస్తుందో అని ఎదురుచూస్తున్నాం.

**గతంలో మాదిరిగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి...**

గతంలో మాదిరిగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదవారికి ఆశలు చిగురించగా, మధ్యతరగతి కుటుంబాలు సైతం సొంత ఇంటి కలను నెరవేర్చుకునే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం వైపు చూస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలు పోగు చేసుకున్న కొన్ని డబ్బులతో ప్రభుత్వం అందించనున్న సహాయంతో సొంతంటి కలను నెరవేర్చుకోవాలని కలలు కంటున్నారు. గతంలో మాదిరిగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఏత్మాసూర్ దేవతకు ప్రత్యేక పూజలు

### - ఘనంగా దండారి ఉత్సవాలు

**సిరికొండ అక్టోబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల లోని కోసు పటేల్ గూడ లో ఘనంగా దండారి ఉత్సవాలు ఏత్మాసూర్ దేవతకు ప్రత్యేక పూజలు



నిర్వహించారు ఆదివాసీ గిరిజన సాంప్రదాయ బద్దంగా చాలా ఆనందంగా ఉంది అని ఆరాధ్య దైవం ఏత్మాసూర్ దేవతకు గుస్సాడీ వేషంలో ఉన్న వారం రోజుల పాటు దండారి ఉత్సవాలు వెట్టే పర్ర అనే వాటిని వాయిస్తూ చచోయ్ చచోయ్ అంటూ నృత్యం చేస్తూ గుస్సాడీ యువకులు ఆటపాటలతో సందడి చేశారు కోసు పటేల్ గూడ గ్రామంలో వాయిపేట్ దండారి ఉత్సవాలు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహజన్ కోరేంగ వాగు, కరబరి కుమరం కోసెరావ్, మారుతి, సూర్యబాన్, శివకుమార్,భారీక్ రావ్, సాగర్, లక్ష్మణ్ స్వామి,వాయి పెట్ గ్రామస్తులు తెలిపారు.

## త్రి ఫేస్ కరెంట్ మంజూరు చేయాలని

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కు వినతి పత్రం

**సిరికొండ నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**



సిరికొండ మండల లోని వాయిపేట్ సూర్యాపేట చింతగూడ చిమ్మగూడి భీంపూర్ రాంనగర్ గ్రామస్తులు సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు వివరిస్తూ వ్యవసాయంలో చేలో త్రి ఫేస్ కరెంట్ మంజూరు చేయలని విన్నవించారు వ్యవసాయ సాగు చేస్తున్నాం రైతులకు బోర్ బావి ఉన్నాయి కానీ త్రీ ఫేస్ కరెంట్ లేదన్నారు వేంటనే మీ వ్యవసాయ చేన్లో కరెంట్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్,పెందుర్ అనిల్ కుమార్,వివిధ గ్రామ పటేల్ పెందుర బండు పటేల్,చంపత్ రావు, పటేల్,ఉమల నాయక్,దేవురావ్ పటేల్,రూప్సింగ్ నాయక్, సుదర్శన్ పటేల్, కాంగ్రెస్ నాయకులు బారిక్ రావ్ గంగాధర్, ప్రేంసింగ్ ప్రకాష్, యశ్వంత్ రావ్ గోపాల్, వసంతరావు, పరుశు రాం,బాబులాల్,శకలాల్,నతులాల్, రవీందర్, శేకు, జంగు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం విఓఏ ల వినతి

**బెజ్జూర్,నవంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**




బెజ్జూర్ మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో విఓఏలు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దివ్య జ్యోతి మండల సమాఖ్య ఏపీఎం మోహన్ లాల్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 20వేల వేతనం,పిఎఫ్ ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 11,12 వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు భద్రయ్య,తిరుపతి,పద్మ,భగవతి వివో ఎలా సంఘం మండల అధ్యక్షుడు పెద్దల సంతోష్, విఓఏలు నీలయ్య,కేశవ్,సురేష్,విజయ్ కుమార్,శంకర్ పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు లేకుండా సమగ్ర కుటుంబ సర్వేను పూర్తి చేయాలి

**చింతలమానేపల్లి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం మండల అధికారులు తహసిల్దార్ మునవర్ షరీఫ్, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ దేవరాజు, ఏఎస్ఓ లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శులకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా పగడ్బందీగా నిర్వ హించాలని శిక్షణ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులు సూచించారు. సర్వే పూర్తి అయిన ఇంటి గోడపై కచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ వారికి కేటాయించిన బ్లాక్ లలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన షెడ్యూల్ పార్టీలలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా హుందాగా వివరించాలని, ప్రతి కుటుంబం నుండి నిజాయితీతో కూడిన సమాధానాలను సేకరించాలన్నారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. వివరాలు సేకరించిన ఫారం ను జాగ్రత్తగా భద్రపరచి డేటాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలపాలన్నారు. ఇట్టి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత సమయం లోగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కుటుంబ సర్వే సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సూర్య

మంగళవారం 05 నవంబర్ 2024

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారులు

# సమన్వయంతో పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక



సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఈ నెల ఆరవ తేదీ నుండి ప్రారంభమయ్యే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంపై మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, పంచాయితీ



ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు సర్వే నిర్వహణపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సింగరేణి స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే నిర్మించారు

### - నిర్మించిన వ్యక్తిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి - ఎంసిపిఐ(యు),ఎన్సీపీ పార్టీల డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ, సింగరేణి భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారని, సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన



ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని సెటర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్సీపీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సింగరేణి భూములను కొంతమంది అధికారులు అండదండలతో కబ్జా చేస్తున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,గత నాలుగు ,ఐదు రోజుల క్రితం బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన గల కాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి ఒక అతిపెద్ద సెటర్ ను స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే ఏర్పాటు చేశాడని,ఈ విషయాన్ని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈరోజు వరకు దానిని తొలగించ లేదని,ఇందులో అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల హస్తం ఉందని ప్రజలు భావిస్తున్నారని, దీనివల్ల నీతి నిజాయితీగా పనిచేసే అధికారులకు చెడ్డ పేరు వస్తుందని,సామాజిక మాధ్య మాలలో, పేపర్లలో వార్తలు వచ్చినా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ గాని ఇతర అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వెంటనే ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ సెటర్ ను తొలగించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

### దుకాణాలు నడుపుకోవడానికి

# అందరు సహకరించాలి

### - దుకాణాల పై కోర్టు ఇంజక్షన్ ఆర్థర్ ఇచ్చింది

### - రాజీవ్ షాపింగ్ కాంప్లెక్స్ బాధితుల స్పష్టీకరణ

**బెల్లంపల్లి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

గత 60 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న బెల్లంపల్లి పట్టణంలోని రాజీవ్ కాంప్లెక్స్ లో ఉన్న తొమ్మిది దుకాణాలు నడిపించుకొనుటకు బెల్లంపల్లి మిన్సిఫ్ మెజిస్ట్రేట్ ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసినట్లు




బాదితులు పేర్కొన్నారు. ఈ మేరకు బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదితులు ఏనుగు పెంటయ్య, విష్ణు భక్తుల రాజయ్య, విష్ణు భక్తుల కిషన్, ఎస్ శ్రీనివాస్, విష్ణు భక్తుల సమ్మయ్య పసుపులేటి రాజేష్, మహ్మద్ పాషా లు తెలిపారు. సోమవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తామంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారమేనని వారు పేర్కొన్నారు. తామంటే గిట్టని వారు కొందరు 2022లో తమపై దౌర్జన్యం చేసి దుకాణాలు నడిపించుకోకుండా అనేక ఆటంకాలు కల్పించారని వారు తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో తగు న్యాయంకోసం బెల్లంపల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించడం జరిగిందని వారు తెలిపారు. దీంతో ఆగస్టు 27న మున్సిఫ్ కోర్టు తమకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. దీంతో కోర్టు తమకిచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వివరించడం జరిగిందన్నారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించి తాము దుకాణాలు నడిపించుకొనుటకు సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. దుకాణాలు నడుపుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు. రాజీవ్ కాంప్లెక్స్ పేరు పెట్టక ముందు నుంచే 60 ఏళ్లుగా తాము తమ తాతల కాలంనాటి నుంచి టేలాలు వేసి దుకాణాలు నడుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ దుకాణాలు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వారు వివరించారు. కోర్టు ఆర్డర్ వచ్చిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే తో పాటు స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాము దుకాణాలు నడుపుకునేందుకు అనుకూలంగా స్పందించారన్నారు. ఈ సమావేశంలో రాజీవ్ షాపింగ్ కాంప్లెక్స్ బాధితులు విష్ణు భక్తుల శ్రీనివాస్, మామిడి విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శన

**వాంకిడి, నవంబర్ 4సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. బయటి నుంచి తెచ్చుకున్న తినుబండరాళ్లు, ఇంట్లో నుంచి తెచ్చుకునే తిండ పదార్థాలను ఎక్కువ రోజులు దాచుకుని తినకూడదని విద్యార్థులకు సూచించారు. వాంతులు, విరేచనాలు, కొంచం అనారోగ్యంగా అనిపించినా వెంటనే పాఠశాల సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల వివరాలు, పాఠశాలలో సౌకర్యాలపై ఆరా తీశారు. అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతున్న బాలికలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మరుగుదొడ్లు, నీటి వసతి, వంట గది. తరగతి గదులు, పడుకునే గదులను పరిశీలించారు. పాఠశాలలో 591 మంది విద్యార్థులు చదువుకుంటుండగా వారికి సరిపడా బాత్రూములు, గదులు లేవని ఇరుకుగా దీంతో పిల్లలతో పాటు సిబ్బంది సైతం ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్ఎం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మురుగు నీళ్లు బయటికి వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని తెలిపారు. దీంతో ఇంజనీరింగ్ అధికారుల సహాయంతో సమస్య పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఆమె వెంట తహశీల్దార్ రియాజ్ అలీ,



ఎంపిడివో ప్రవీణ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ పెంటు, హెచ్ఎం శ్రీనివాస్, మాజీ జెడ్పిటీసీ అజేయ కుమార్ మాజీ సర్పంచులు తుకారాం, ఆయ్యుబ్, తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ అచీవ్మెమెంట్

# సర్వే పై అవగాహన

**పెంచికల్పేట్,నవంబర్ 4సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని సోమవారం రోజున జిల్లాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి యాదగిరి ఆధ్వర్యంలో మిగతా పాఠాసలా ఉపాధ్యాలకు ఎన్. ఏ. ఎస్. సర్వె పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు రాజకమలాకర్ రెడ్డి. సి ఆర్ పి లు శ్యాంరావు. శ్రీనివాస్. వివిధ పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



# నిబంధనలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,04నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల వద్ద నుండి నిబంధనలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎండి. షాబొద్దీన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, ఎ.డి.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జి.ఓ. నం.27 ప్రకారం 33 రకాల



ధాన్యానికి మాత్రమే 500 రూపాయలు బోనస్ వర్తిస్తుందని, సన్నరకం, దొడ్డురకం వడ్ల కొనుగోలుకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం ధాన్యం బస్తాకు ఎరుపు రంగు దారం, దొడ్డు రకం ధాన్యం బస్తాకు ఆకుపచ్చ రంగు దారం వినియోగించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహించవలసిన విధులపై స్వయం సహాయ సంఘాల సభ్యులకు శిక్షణ ఇవ్వాలని, ప్రతి రోజు సాయంత్రం 8 గం?ల లోపు నివేదిక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తూకంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాలలో పాటించవలసిన జాగ్రత్తలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వచ్చే 2 రోజులలో బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలలోని రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గోదాములు, టార్పాలిన్లు, గన్నీ సంచులు, తూకం, తేమ యంత్రాలు, ధాన్యం క్లీనర్లు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించే సమయంలో రవాణా, ఎగుమతి దిగుమతిలో హమాలీల నిర్వహణ ఇతర అంశాలపై పర్యవేక్షించాలని, వర్షాభావ పరిస్థితులలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో పత్తి కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్కు 7 వేల 521 రూపాయలు నిర్ణయించడం జరిగిందని, తేమ 6శాతం ఉంటే 7 వేల 671 రూపాయలు, 7 శాతం ఉంటే 7 వేల 596 రూపాయలు అందించడం జరుగుతుందని, 12 శాతం కంటే అధికంగా ఉంటే పత్తి కొనుగోలు చేయబడదని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ది పొందాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మిల్లులలో పత్తి నిలువ పేరుకుపోకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, పత్తి మిల్లుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన 7 రోజులలోగా ఆన్లైన్ ద్వారా సంబంధిత రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంక్ అనుసంధానం, పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ, తప్ప వంటి అంశాలలో పాటించవలసిన నియమాలు, కౌలు రైతుల ఒప్పంద పత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా టోకన్ వ్యవస్థ ఏర్పాటు చేసి వరుస సంఖ్యలు రైతులకు అందించాలని, ఆ ప్రకారముగా సకాలంలో వచ్చేలా వివరించాలని తెలిపారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలు అందించేందుకు 8897281111 నంబర్పై వాట్సాప్ బాట్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు, వివరాలు పొందేందుకు సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### వసతి గృహ విద్యార్థులకు

# మెరుగైన విద్యనందించండి

### - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఏ పిఓ కుష్బు గుప్తా అన్నారు.సోమవారం వాంకిడి మండలంలోని (బాలికల)ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థులకు



నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు అన్నారు ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఏమైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలనీ అన్నారు.వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు.అనంతరం మంచిర్యాల జిల్లాలో చికిత్స పొందుతూన విద్యార్థుల ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

### మందమర్రి మార్కెట్‌లోని

# సమస్యలను పరిష్కరించండి

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని ప్రధాన మార్కెట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మార్కెట్ వ్యాపారస్తుడు మాయ రమేష్ ఆధ్వర్యంలో పట్టణ పురపాలక సంఘం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారాలు మాట్లాడుతూ మండల కేంద్రం కావడంతో చుట్టూ ఉన్న గ్రామాల రైతులు వ్యాపార నిమిత్తం మార్కెట్ కు వచ్చే రైతులు, పట్టణ ప్రజలు మార్కెట్ ప్రాంతంలో అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్ ప్రాంతంలో పలు ప్రాంతాల్లో కల్వర్ట్ నాలా నిర్మాణాలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, ప్రధాన కూడలిలలో మిషన్ భగీరథల పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, డ్యామేజ్ ఐన చోట నాణ్యతతో కూడిన కల్వర్టులను, కాలువలను నిర్మించాలని కోరారు. అదేవిధంగా మార్కెట్‌లోని ఆర్టీసీ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించి సంవత్సరం కావస్తున్నప్పటికి నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మార్కెట్ ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సించి మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలని, లేని పక్షంలో వ్యాపారస్తుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపారస్తులు పిట్టల సుధాకర్, మర్రి ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



---

### రైతులు వరి కొనుగోలు

# కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సోన్, నవంబర్4 సూర్య మేజర్ న్యూస్:**

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని సోన్, బొప్పారం గ్రామాలలో సోమవారం పి ఏ సి ఎస్, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధర 2300 రూపాయలు ఉంటుందని, రైతులు దళారులకు విక్రయించుకుండా కొనుగోలు కేంద్రాలలోని అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావుల రామనాథ్, మెడిసిమ్మె రాజు, అడ్వాల రమేష్, సరికెల గంగన్న, మార గంగారెడ్డి, తాసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఏవో వినోద్ కుమార్, ఎంపీఓ కలీం, ఏఈఓ లు, వి డి సి సభ్యులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవకున్ని అభినందించి ప్రశంస పత్రం అందజేసిన ఆర్గనైజేషన్ సభ్యులు

**భైంసా రూరల్,నవంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాదులోని కొంపల్లి కాస్ హోటల్ లో సోమవారం జరిగిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర,జాతీయ నూతన కార్యవర్గ అభ్యర్థుల ఎంపికలో భాగంగా



కుబీర్ గ్రామానికి చెందిన డాక్టర్ సాప పండరి తన గ్రామంలోని నాసిరకం రోడ్లను అధికారులు గుర్తించేటట్టు చేసి,రెండవసారి నాణ్యమైన రోడ్లు వేయించారని,కుబీర్ స్మశాన వాటిక,ప్రయాణ ప్రాంగణంలో మహిళల కొరకు మూత్రశాలల కొరకు ఆర్టీసీ డిఎం,ఆర్ఎం లను కలిసి వాటిని వాడుకలోకి తేవడంలో కృషి చేయడం,రైతులకు ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం,నిరక్షరాస్యలకు, యువతకు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి తెలపడం, మాదకద్రవ్యాల నిర్మూలనకై పలు జూనియర్,డిగ్రీ కళాశాలలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం,బాల్య వివాహాలు అరికట్టాలని ఇలా అనేక విషయాలలో సేవలు అందించిన సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ సాప పండరిని అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్,సౌత్ ఇండియా చైర్మన్ గంప హన్మగౌడ్,వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సంపత్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నర్సింగరావు ఉన్నారు.

## ఆలయ ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కుంటాల,నవంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలోని కల్లూరు గ్రామ సాయిబాబా మందిరం కళాతోరణం,ప్రహరీ గోడ పనుల కొరకు దేవాదాయ శాఖ నుండి 45 లక్షల(సీజీఎఫ్ )నిధులు విడుదలయ్యాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రహరీ గోడ భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో పి ఎ సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులుగా చంద్రకాంత్

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులుగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పలంచి చంద్రకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్షేట్ పేట్ లోని ఆర్యవైశ్య భవనంలో సోమవారం



నిర్వహించిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభలో రెండు సంవత్సరాల కాల పరిమితితో కూడిన నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చంద్రకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ సంగం బలోపేతానికి కృషి చేస్తూ మహాసభ అభివృద్ధికి, ఆర్యవైశ్య సంఘీయుల అభ్యున్నతికి చేపట్టపోయే అన్ని కార్యక్రమాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని, ఆర్యవైశ్య జాతి ఆర్థిక, సామాజిక, రాజకీయ, వైభవాన్ని పెంపొందించుటకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చంద్రకాంత్ ను పలువురు అభినందించారు.

## వరి పంట దిగుబడి అంచనా విధానం

**సోన్ మండల్ ,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలంలోని కూచన్ పల్లి గ్రామంలో డ్రీమ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వరి పంట దిగుబడి అంచనా విధానం నిర్వహించడం జరిగింది. చిన్న గంగన్న రైతు చేనులోని వరి పంటలో ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు విస్తీర్ణంతో వరి పంట దిగుబడి అంచనా వేశారు, పంట వేయక ముందు వరి కి



వ్యవసాయశాఖ విస్తరణాధికారి అంబాజీ అందజేసిన ట్రైకోడెర్మావిరిడీ ద్వారా విత్తన శుద్ధి చేయించారు, తర్వాత డ్రీమ్ సంస్థ ద్వారా నానో యూరియా పిచికారి చేయించారు. దీని ఫలితంగా పంట కోత ద్వారా దిగుబడి ఒక బస్తా ఎక్కువ వచ్చిందని రైతు చిన్న గంగన్న ఆనందం వ్యక్తం చేస్తూ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు, డ్రీమ్ సంస్థ కో ఆర్డినేటర్ చిన్నయ్య పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరిక

**రామకృష్ణాపూర్, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ శాంతినగర్ చెందిన రత్నం కిషోర్, గుండు రాజేష్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి గవర్నమెంట్ నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరు ముళ్ళ పోషం బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్. బిజెపి సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కళాధర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, బిజెపి మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు తోట పద్మ, మోత్కూరి దేవేందర్, ఉర్సు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ వీటి అబ్రహం 41 వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక వర్గం కోసం అనునిత్యం పోరాటం చేస్తూ, రైతులకు, సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిన అమరజీవి కామ్రేడ్ వీటి అబ్రహం 41 వ వర్ధంతిని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం



మందమర్రి ఏరియాలోని కేకే5 గని, కేకే ఓసి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో నిర్వహించిన వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం లు పాల్గొని వీటీ అబ్రహం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కోసం రైతుల కోసం అనేక ఉద్యమాలు చేస్తూ భూస్వాముల ఆగడాలను నిరసిస్తూ ప్రజలకు స్వేచ్ఛ జీవితం కల్పించిన మహనీయుడు అబ్రహం అని అన్నారు. కేరళ రాష్ట్రంలో పుట్టి జార?ండ్ రాష్ట్రంలో అండర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాజమాన్యం కార్మికులపై అణిచివేత ధోరణి బానిసలుగా చూడటాన్ని నిరసిస్తూ యాజమాన్యంతో పోరాడి విధులకు రాజీనామా చేశారని అన్నారు. అనంతరం ఉద్యోగ రీత్యా మందమర్రి పట్టణానికి వచ్చి ఏఐటీయూసీ కార్యాలయంలో టైపిస్టుగా చేరి కార్మికులకు చేరువై కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ అంచలంచెలుగా ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై పేద ప్రజల భూములను లాక్కున్న భూస్వాములకు ఎదురు తిరిగి భూములను ఇప్పిచ్చిన ఘనత అబ్రహం దని ఆయన కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఆబ్రహం లాంటి నాయకులు ఉంటే తమ ఆటలు సాగవని భూస్వాముల గుండాలు నక్సలైట్ల ముసుగులో 1984 నవంబర్ 4న రామన్ కాలనీలోని తన ఇంట్లో భుజిస్తున్న సమయంలో గొడ్డళ్ళు, కత్తులతో దాడి చేసి అబ్రహం ను హతమార్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అబ్రహం హత్యను నిరసిస్తూ కార్మిక వర్గం కన్నెర్ర చేసి సింగరేణిలో సమ్మె చేసిందని ఆయన గుర్తు చేశారు. అమరజీవి అబ్రహం ను స్ఫూర్తి గా తీసుకుని సమస్యలపై పోరాటాలను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాణయ్య, ఆర్నకొండ ఆంజనేయులు, రాజేష్ యాదవ్, కోటయ్య, పొన్నం శ్రీనివాస్, టేకుమట్ల తిరుపతి, ఆంటోనీ, దినేష్, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, శర్మ, మర్రి కుమార్, కే ఓదెలు, ప్రేమ్ లాల్, పారిపెల్లి రాజేశం, కాసం సమ్మయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 32వ శాఖ నర్సాపూర్ జి మండల కేంద్రంలో ప్రారంభించిన బ్యాంకు అధికారులు.

**నిర్మల్ ప్రతినిధి (నర్సాపూర్ ) నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి 32వ శాఖను నర్సాపూర్ జి మండల కేంద్రంలో ప్రారంభించిన బ్యాంకు అధికారులు.సోమవారం నర్సాపూర్ జి మండలం కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖను ఏర్పాటు చేశారు. మండల ప్రజలందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు చైర్మన్ శోభ, ప్రాంతీయ మేనేజరు రామారావు, చీఫ్ మేనేజర్ అభినయ రెడ్డి, అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. గోదాం నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా



ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టార్పలిన్, ధాన్యపు బస్తాలను కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని సూచించారు. తూనికలు కొలతల శాఖ తూకపు యంత్రాలకు స్టాంపింగ్ చేసి సంబంధిత సర్టిఫికెట్లను అందజేయలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ ,కుల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి..తహసీల్దార్ రియజ్ అలి.

**వాంకిడి నవంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ , కుల సర్వే నిర్వహణ విధానం పైఎనుమరేటర్స్ , సూపర్ వైజర్ లకు సర్వే విధానం పై మాస్టర్ ట్రైనీ లు రాజలింగు ,సుశీల్ కుమార్, హరీష్లు ఎనుమరేటర్స్ , సూపర్వైజర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్తో వివరంగా వివరించడం జరిగింది.సర్వే కొరకు మండలంలోని ఉపాధ్యాయులను ఎనుమరేటర్స్గా 99మందిని సూపర్వైజర్లుగా 13మందిని వినియోగించుకోవడం జరుగుతుంది అని సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శివచరణ్కుమార్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు లు ప్రబోధ్ కుమార్,నటరాజ్ ఎం పి ఓ అజీజొద్దీన్ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, పట్టభద్రులు విధిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు, పట్టభద్రులు విధిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవడానికి నవంబర్ 6వ



తేదీతో గడువు ముగుస్తుందని, ఈలోగా ఉపాధ్యాయులు, పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ రెండు విధాలుగా తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. నవంబర్ 23 వ తేదీన ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయబడుతుందని, ఈ జాబితాపై డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించబడునని తెలిపారు. డిసెంబర్ 30 న ఎమ్మెల్సీ ఓటరు తుది జాబితా వెలువరిస్తారని తెలిపారు. 2021 అక్టోబరు 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి తహసీల్దార్ లేదా ఆర్డీవో కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న ఫారం-19 ను పూరించి, సంబంధిత అర్హత పత్రాలు జత చేసి ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చున్నారు. 2024 నవంబర్ 1వ తేదీకి ముందున్న ఆరేళ్లల్లో మూడు సంవత్సరాలకు తగ్గకుండా ఉన్నత పాఠశాల లేదా ఆపై విద్యాసంస్థల్లో అధ్యాపకులుగా పనిచేసిన వారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి.

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**



జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డా.జి.జానకి షర్మిల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి. తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

## అభయారణ్యాల రక్షణకు సహకరించాలి

**ఉట్నూర్,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల ఫారెస్ట్ రేంజ్ అధికారిగా నియామకమైన రత్నజాడే శీలానంద్ ను సోమవారం దళిత సంఘాల నాయకులూ



వరికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా అటవీసంబంధిత సమస్యలు పరిష్కరించాలని కోరగా అధికారి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాయకులు రత్నజాడే ప్రజ్ఞకుమార్, గడపలే ప్రభాకర్, కాంతారావ్ వాఘమరే, బొంకంటి సుభాష్, కాంబ్లె ప్రజ్ఞశీల్, జాడి వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏఒ దామోదర స్వామి సంబంధిత అధికారులకు తెలిపారు . సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల



నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. జైనథ్ మండలం జైనథ్ గ్రామానికి చెందిన రాము తనకి భూమి పట్టా మంజూరు కల్పించామని,ఆదిలాబాద్ మండలం దోతిగూడ గ్రామానికి చెందిన దేవరావు తమ గుస్సాడి కొరకు డబ్బులు మంజూరు కొరకు ,తిర్యాణి ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన మౌనిక ఏ ఎన్ మ్ ఉద్యోగం కల్పించామని కోరారు.పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో,ఏ పి ఒ (పివిటిజి)మెస్రం మనోహర్,ఐసిడిఎస్ రమాదేవి, జె డి ఎమ్ నాగభూషణం (పేసా కోఆర్డినేటర్ )వసంతరావు , డిపిఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేలో నేతకాని ఉండేలా చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేలో నేతాని బదులు నేతకాని ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉట్నూర్



సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ను నేతకాని సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నేతకాని సంఘం నాయకుడు మహేందర్ మాట్లాడుతూ.. కులగణన ఫార్మాట్లో నేతకానికి బదులు నేతాని అనే పేరు ఉందని దానిని సరి చేయాలని కోరామన్నారు. నేతకాని సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ డీఈవోగా నాగజ్యోతి నియామకం

**నిర్మల్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా నాగజ్యోతిని నియమిస్తున్నట్లు రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు ఇక్కడ డీఈవోగా పనిచేసిన రవీందర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా డైట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా బదిలీ చేశారు. కాగా నిర్మల్ డీఈవోగా బదిలీపై వస్తున్న నాగజ్యోతి నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్,డీఈవోగా పనిచేశారు.

సూర్య

మంగళవారం 05 నవంబర్ 2024

## జపాన్ సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి మంచిర్యాల విద్యార్థిని ఎంపిక - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,04నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

భారత ప్రభుత్వం, సెక్రటరీ ఆఫ్ ఎడ్యుకేషన్ -న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో జపాన్లో నిర్వహించే సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి మంచిర్యాల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యాసింగ్ ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి విద్యార్థినికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు జపాన్లో జరుగన్ను సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని ప్రయాణ ఖర్చులు, వసతి అన్ని సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, విద్యార్థిని సొంత ఖర్చులకు గాను సాదుల ప్రవీణ్ కుమార్-వనజ దంపతులు అందజేసిన 5 వేల రూపాయలు, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు అందించిన 2 వేల రూపాయలు, కస్తూరిబా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న అందించిన 2 వేల రూపాయలతో కలిసి మొత్తం 9 వేల రూపాయలను విద్యార్థిని విద్యాసింగుకు అందించడం జరిగిందని తెలిపారు. విద్యాసింగ్ చిన్న వయసులో అద్భుత అవకాశాన్ని చేజిక్కించుకుందని, అంతర్జాతీయ సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో పాల్గొననుందని, అక్కడ విశిష్టతలు, నూతన ఆవిష్కరణలను పరిశీలించి తన తోటి విద్యార్థులందరికీ తాను నేర్చుకున్న అంశాలను వివరించాలని తెలిపారు. ఈ పర్యటనలో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, చర్చలలో పాల్గొనడం, స్పేస్ స్టేషన్, సైన్స్ కేంద్రాలను వీక్షించి, వారు కనుగొన్న సైన్స్ విషయాలను నేర్చుకోనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, కస్తూరిబా బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధ మహా సభ మండల కార్యవర్గం కమిటీ ఎన్నిక

**గుడిహత్నూర్: నవంబర్ 4 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలో బౌద్ధ నగర్ లో బౌద్ధ మహా సభ సంఘ నూతన పాలకవర్గాన్ని సోమవారం సంఘ సభ్యులు ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడుకిషన్ బుద్దె, ప్రధాన కార్యదర్శి శంకర్ మతన్కర్, కోశాధికారి నరహరి బుద్దె, ఉపాధ్యక్షుడు సిద్ధార్థ కాష్లే మహిళా మండల అధ్యక్షురాలువాగ్మారే మీనా బాయి ఏకగ్రీవంగాఎన్నుకున్నారు బౌద్ధ మహా సభ మండల అధ్యక్షుడు కిషన్ బుద్దె మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు బౌద్ధ ధర్మ వ్యాప్తికి అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలె, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞా కుమార్, అంబేద్కర్ మెమోరియల్ మండల అధ్యక్షుడు మస్కె మాధవ్ నాయకులు గోవింద్ బుద్దె, మాధవచ సునాలే, ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా టౌన్,నవంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సిసిఐ కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.భైంసా మార్కెట్ యార్డ్ లో సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలోనే రైతంగానికి మద్దతు ధరలు పెరిగాయని తెలిపారు.రైతులకు ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు.12 తేమ శాతం ఉంటే క్వింటాలుకు 7521 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రైవేట్ మార్కెట్ లో ధర తక్కువ ఉన్న నేపథ్యంలో రైతులకు ధర రావాలన్న ఉద్దేశ్యంతో సిసిఐ కొనుగోళ్లపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు.అంతేకాకుండా రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్,డైరెక్టర్ లు, నాయకులు,వ్యాపారులు,రైతులు పాల్గొన్నారు.

## ఏడు ఉద్యోగాలు సాధించిన విద్యార్థికి సన్మానం

**జన్నారం, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

ఏడు ఉద్యోగులు సాధించిన జన్నారం మండలం రోటి గూడ గ్రామానికి చెందిన రైతు నస్పూరి లచ్చన్న - రాజవ్వ దంపతుల కుమారుడు సంతోష్ ను సోమవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వరుసగా ఆరు ఉద్యోగాలు సాధించి చివరన టీజీపీఎస్సీ వేసిన నోటిఫికేషన్ లో జూనియర్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోగా గత నెల 27న వెలువడిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల కృషి ఫలితమే ఈరోజు ఇన్ని ఉద్యోగాలు సాధించడం జరిగిందని, ప్రస్తుతం లెక్చరర్ ఉద్యోగం వైపే మక్కువ ఉండటంతో సాధించి తీరడం జరిగిందని అన్నారు.

## యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభ కరపత్రాలు విడుదల

**జన్నారం, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను సోమవారం జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిలభారత మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతుందని, దేశంలో అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలని, విద్యారంగ అభివృద్ధికై నాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుందన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు తరలి వెళ్లాలని తిరుపతి కోరారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టం కలిగిన రైతులకు అన్యాయం జరిగిందని తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

**చింతలమానేపల్లి, నవంబర్ 4, సూర్యా మేజర్ న్యూస్**

మండలంలోని దిందా, కేతిని, చిత్రం గ్రామాల రైతులకు పంట నష్ట పరిహారం అందించడంలో అన్యాయం జరిగిందని సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తున్న రైతులు. పంటలు నష్టపోయిన రైతులు మాట్లాడుతూ అధికారులు కుమ్మక్కై అసలైన పంట నష్ట పోయిన వారి పేర్లు కాకుండా, వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇదేంటని ఏ ఓ వ్యవసాయ అధికారి రామకృష్ణ ని సంప్రదించగా, మాకు సంబంధం లేదు, పై అధికారులు చేసిన సర్వే అని నెట్టేస్తున్నారు. గ్రామాల్లో వారి పరిచయస్తులకు అప్పగించి సర్వే చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇకపై అయినా అసలైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, అధికారులకు తొత్తులుగా ఉండే వారి పేర్లు కాదని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని కోరుకుంటున్నామనీ, అలాగే ఇంతకుముందు అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి ఆర్ఐ జాఫర్ అహ్మద్ కు పంట నష్టపోయిన రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ

**బెజ్జూర్,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం తహసిల్దార్ భుమేశ్వర్ అధ్వర్యంలో ఈనెల 6 నుంచి ప్రారంభించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్యుమరేటర్లకు సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ బ్లాక్ లను కేటాయించడం జరుగుతుందని,సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని వారు తెలిపారు.సర్వే నిర్వాహణలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకొని ప్రక్రియను ఇలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ ం ఈ ఓ జి.సునీత,ఎంపీడీఓ గౌరీ శంకర్,ప్రత్యేకాధికారి నదీమ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కు ఏర్పాట్లు పూర్తి - ఈ నెల 11 నుండి 14 వరకు - సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ రమాకళ్యాణి

**లక్షెట్టిపేట, నవంబర్4,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 11 నుండి జరగబోయే జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను జయప్రదం చేయాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సాంఘిక సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ రమాకళ్యాణి కోరారు. సోమవారం ఆమె కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పది పాఠశాలల విద్యార్థులు సుమారుగా పదమూడు వందల మంది ఈ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటారన్నారు. ఈ నెల పదకొండు నుండి పద్నాలుగు వరకు నాలుగు రోజుల పాటు పలు పోటీలు జరగనున్నాయన్నారు. ఈ పోటీలకు వచ్చే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలకు చెందిన పిఈటీలు, పీడీలు, ప్రిన్సిపాల్ లు సీనియర్ స్టాఫ్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల నుండి పిఈటీలను వినియోగించుకుని జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను, అధికారులను ఈ స్పోర్ట్స్ మీట్ కు హాజరుకావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట వైస్ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## తమకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు - ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేస్తాం. - దళిత కులాల పరిరక్షణ సంఘం స్పష్టీకరణ.

**బెల్లంపల్లి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో గల ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దళిత కులాల పరిరక్షణ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం లు మాట్లాడారు. కొందరు నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు పై కొందరు తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. తామంతా టిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారమని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు .తమ సంఘంలో 90 శాతం మంది కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉన్నారన్నారు.ఈ సమావేశంలో దళిత కులాల పరిరక్షణ సంఘం నాయకులు జంజర్ల మనోహర్, గంధం రమేష్, దాసరి బానయ్య, మాసం మురళి, బత్తుల రాయలింగు, ఆరెపల్లి రమేష్, గంగార రమేష్, కారింగుల మల్లేష్, అంబాల మచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఒక దరఖాస్తు

**కాసిపేట,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ఒక్క దరఖాస్తు వచ్చిందని, మల్కేపల్లి గ్రామంకు చెందిన భూమికి సంబంధించినది వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్,తహసీల్దార్ భోజన్న, ఎంపీఓ సప్దర్ అలీ, ఏఓ చల్ల ప్రభాకర్, ఏఈఎస్ సరిత, ఏపిఓ నవీన్, అంగన్వాడీ సూపర్ వైజర్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం

**కుబీర్,నవంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం ఒకటవ నంబర్ పల్సి తాండా గ్రామంలో శ్రీశ్రీ రామారావు మహారాజ్ విగ్రహం ప్రతిష్టాపన కొరకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కుబీర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రామారావు మహారాజ్ బోధనలు అనుసరణీయమని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రామారావు మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మంచి విలువలతో జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,బంజారా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

